


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 504 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 25-ఫిబ్రవరి 2025 పేజీలు : 16 వెల రూ.6/



## బండి సంజయ్‌కు రేవంత్ మాస్ సవాల్

**-వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు..**

మంచిర్యాల: ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అంటున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా వాడుకున్నారని.. గొర్రెల కుంభకోణాన్ని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాడు కుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావును ఎందుకు తీసుకు రావడం లేదని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఎప్పుడు తీసుకువస్తారో బండి సంజయ్ చెప్పాలని నిలదీశారు. గొర్రెల స్కీమ్‌లో తాము కేసులు పెడితే ఈడీ మొత్తం ఫైళ్లను తీసుకెళ్లిందని...అందులో నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలని నిలదీశారు.



# కాంగ్రెస్?ను ఓడించేందుకు బీఆర్?ఎస్?, బీజేపీ కుట్రలు

**- రేవంత్ రెడ్డి**

నిజామాబాద్ : తెలంగాణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పాలన సాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిజామాబాద్ సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్‌ఎస్, బీజేపీ లు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. మాజీ సీఎం కేజీఆర్ చేసిన అప్పలకు వడ్డీ లు కడుతున్నామని, ఇందు కోసం కొత్త అప్పులు చేయాల్సి వస్తోందని , కాంగ్రెస్ వచ్చాక ప్రతి నెలా మొదటి తేదీ నాటికి జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు.

**బీఆర్‌ఎస్ ను ప్రజలు తిరస్కరించారు**

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్‌ఎస్‌ను తిరస్కరించారని, ఫామ్‌హౌజ్‌లో పడుకోవాలని కేసీఆర్ కు ప్రజలు సెలవి చ్చారని రేవంత్ గుర్తు చేశారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కు గుండు సున్నా వచ్చాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయని బీఆర్‌ఎస్ కు కాంగ్రెస్ ను విమర్శించే అర్హత లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పట్ట భద్రులు, ఉద్యోగ నేతలే ముందున్నారని గుర్తు చేశారు.

## కాంగ్రెస్ అగ్రనేతలకు అంజన్న మాస్ వార్నింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 24: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పినందుకే తెలంగాణలో కుల గణన సర్వే ఈ రేవంత్ ప్రభుత్వం నిర్వహించిందని అంజన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. లేకుంటే వీళ్లు ఈ సర్వేనే చేసే వారు కాదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి బిహార్ మాజీ సీఎం లూలూ ప్రసాద్ యాదవ్ చెప్పిందకే తనకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కిందని ఆయన పేర్కొన్నారు.తనకు ఈ పదవి దక్కకుండా చేసేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అడ్డు తగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు.





## రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు..

హైదరాబాద్, ఫిబ్రవరి 24: బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా హిందువులు అందరూ తప్పకుండా హిందువుల వద్దనే పూజ సామాన్లు కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. రోజుల తరబడి స్నానం చేయకుండా..



## శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు శుభవార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఈనెల 25 నుంచి 27 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 25వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ వరకు దేవరకొండ బస్ స్టేషన్ నుంచి బస్సులు నడుస్తాయని, డిపో పరిధిలోని ప్రయాణికులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుంది

మహబూబాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు.



## డాక్టర్లు, వైద్య సిబ్బందికి భారీగా వేతనాల పెంపు

కోల్‌కతా: రాష్ట్రంలోని వైద్యులు, వైద్య సిబ్బందికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుభవార్త చెప్పారు. వారి వేతనాలను గణనీయంగా పెంచుతున్నట్టు ప్రకటించారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన ఇటీవల రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన క్రమంలో మమతా బెనర్జీ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.



# వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు.. బండి సంజయ్‌కు రేవంత్ మాస్ సవాల్

మంచిర్యాల: ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అంటున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా వాడుకున్నారని.. గొర్రెల కుంభకోణాన్ని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాడు కుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావును ఎందుకు తీసుకు రావడం లేదని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఎప్పుడు తీసుకువస్తారో బండి సంజయ్ చెప్పాలని నిలదీశారు. గొర్రెల స్కీమ్‌లో తాము కేసులు పెడితే ఈడీ మొత్తం ఫైళ్లను తీసుకెళ్లిందని...అందులో నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలని నిలదీశారు. ఇవాళ(సోమవారం) మంచిర్యాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందకు పోటీ చేయడంలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టభద్రులు గుండెలపై చేయి పెట్టుకుని ఆలోచించాలని కోరారు. కేసీఆర్ కుటుంబమంతా పట్టభద్రులే...మీరు ఎవరికి ఓటు వేస్తున్నారో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరిగిన మంతనాలు ఏమిటో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్లను పోగొట్టుకుని ఎనిమిది చోట్ల బీజేపీ ఎంపీలను గెలిపించారని ఆరోపించారు. గెలిచిన బీజేపీ ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఏమిటో... మోదీ ఇచ్చింది ఏమిటో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మోదీ ప్రధాని అయినప్పటి నుంచి తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి అనుమతి ఎందుకు ఇప్పించలేదని సీఎం రేవంత్‌రెడ్డి అడిగారు.

**బీజేపీకి పట్టభద్రుల ఓట్లు అడిగే హక్కు లేదు**

"ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి విషయంలో మేం చెప్పింది నిజమనిపిస్తే కాంగ్రెస్‌కు ఓటు వేయండి...అబద్ధమనిపిస్తే మీకిష్టమైన వారికి ఓటు వేయండి. బీజేపీ నేతలకు పట్టభద్రుల ఓట్లు అడిగే హక్కు లేదు. ఐటీఐ టెక్నాలజీని ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశాం. పట్టభద్రులకు ఉద్యోగాలు రావాలని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. మోదీ నిర్లక్ష్యం వల్ల ఒలింపిక్‌లో ఒక్క స్వర్ణం కూడా దక్కలేదు.. అదే సౌత్ కొరియాలో 34వచ్చాయి, అందుకే మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలని తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ రావాలంటే పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలి. నాడు వరి వేస్తే ఉరి అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు... మేం అధికారంలోకి రాగానే అదే రైతులకు రూ. 500బోనస్ చెల్లిస్తున్నాం. కేసీఆర్ రైతు బంధును ఎగ్గొట్టి పారిపోతే.... రూ.6వేల కోట్లకు పైగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఖాతాలో వేశాం. పదేళ్లలో కేసీఆర్ ఎప్పుడైనా స్వయం సహాయక సంఘాలను పట్టించుకున్నారా... .?? ఆలోచించండి. పదేళ్ళ కేసీఆర్‌ను చూశారు.. రూ.7లక్షల కోట్లు అప్పు చేశారు.. ఆయన చేసిన తప్పులకు ప్రతి నెలా రూ. 6500 కోట్ల వడ్డీ కడుతున్నాం.. ఏడాదికి రూ.75వేల కోట్ల భారం పడుతుంది. రాష్ట్రాన్ని నాశనం చేశాడు... కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారు... అంటే బీజేపీని గెలిపించాలనే కదా. రాష్ట్రాన్ని దివాళా తీయించి ఫామ్ హౌస్‌లో పడుకున్నాడు. నేను మోదీతో కొట్లాడుతుంటే కేసీఆర్ సందేట్లో సడే మియలా నా కాళ్లు పట్టుకుని లాగుతున్నాడు. ఇదంతా మోదీ కోసం కాదా. .?? నరేందర్ రెడ్డి ఒక వేళ ఓడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే నష్టం లేదు. మోదీకి నిజంగా ఎస్సీలపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు పార్లమెంట్లో చట్టం చేయడం లేదు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎందుకు మోదీని అడగడం లేదు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డినే. మూసీ ప్రక్షాళనకు అనుమతి ఇవ్వడం లేదు... ఇదేనా నీ నీతి కిషన్ రెడ్డి. రీజనల్ రింగ్ రోడ్డు కాకుండా ఎంపీ ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి కలిసి అడ్డు పడుతున్నారు" అని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



**ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేస్తాం: మహేష్ కుమార్ గౌడ్**

మంచిర్యాల : పట్టభద్రులకు ఉద్యోగాలు ఇచ్చే సత్తా, చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మాటకు కట్టుబడి ఉండే పార్టీ అని తెలిపారు. తామిచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఇవాళ(సోమవారం) మంచిర్యాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పదేళ్లలో తన ఇంట్లో వారికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 56వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేస్తుందని హామీ ఇచ్చారు. బీజేపీ పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పి పట్టభద్రుల ఓట్లు అడగాలని అన్నారు. ఇది ఆశామాషి ఎన్నిక కాదు, పని చేసే వారికి పట్టభద్రులు పట్టం కట్టాలని కోరారు. పట్టభద్రుల భవిష్యత్‌కు పూచీ కాంగ్రెస్ ప్రభుత్వానిది.. ఆలోచించి ఓటు వేయాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# కాంగ్రెస్?ను ఓడించేందుకు బీఆర్?ఎస్?, బీజేపీ కుట్రలు

నిజామాబాద్ : తెలంగాణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పాలన సాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిజామాబాద్ సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ లు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. మాజీ సీఎం కేజీఆర్ చేసిన అప్పులకు వడ్డీ లు కడుతున్నామని, ఇందు కోసం కొత్త అప్పులు చేయాల్సి వస్తోందని , కాంగ్రెస్ వచ్చాక ప్రతి నెలా మొదటి తేదీ నాటికి జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు.

బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించారు

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారని, ఫామ్‌హౌజ్‌లో పడుకోవాలని కేసీఆర్ కు ప్రజలు సెలవి చ్చారని రేవంత్ గుర్తు చేశారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు గుండు సున్నా వచ్చాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ ను విమర్శించే అర్హత లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పట్ట భద్రులు, ఉద్యోగ నేతలే ముందున్నారని గుర్తు చేశారు. అందుకే ఓట్లు అడుగుతున్నాం %నిరుద్యోగులు పదేళ్లు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగారని, తమ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చామన్నారు. ప్రపంచంతో పోటీ పడేందుకే యంగ్ ఇండియా యూనివర్సిటీ నిరుద్యోగుల గౌరవం పెంచేలా చర్యలు తీసుకుంటుందన్నారు. రైతు రుణ మాఫీ, రైతు బోనస్ ఇవ్వడం నిజం కాదా? అని అన్నారు. ఈ అన్ని నిజాలు కాబట్టే తాము ఓట్లు అడుగుతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

కులగణన ఎందుకు చేయలేదో బండి సంజయ్ చెప్పాలి

కులగణన ఎందుకు చేయలేదో బీజేపీ నేత, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని రేవంత్ అన్నారు. బీజేపీ నేతలు లెక్కలు తప్పు అని, బీసీల పొట్టగొడుతున్నారన్నారు. ఎక్కడ తప్పులు ఉన్నాయో



చూపించాలన్నారు. ఏవో మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. సమగ్ర సర్వే లో కేసీఆర్ తేల్చింది బీసీలు 51 శాతమని, తాము తేల్చింది తేల్చింది 56 శాతమని అన్నారు. రాజ్యాంగ పరంగా మైనారిటీ లు బీసీ రిజర్వేషన్ లకు అర్హులన్నారు. బీజేపీ పాలిట బీజేపీ పాలిత గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర లో ముస్లిం మైనారిటీ లు రిజర్వేషన్లు ఇవ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. మతం పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. గొర్రెల స్కామ్, ఈ కార్ రేస్ కేసులో ఎందుకు అరెస్టులు చేయడం లేదన్నారు. విదేశాల్లో ఉన్న ప్రభాకర్ రావు ను తెస్తే సంబంధం ఉన్న వాళ్ళందరిని 24 గంటల్లో జైల్లో వేస్తా అని బీజేపీ చెప్పిందని గుర్తు చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఎవరికో బీఆర్ఎస్ చెప్పాలి?

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని సీఎం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని బీఆర్ఎస్ ఉప ఎన్నికల్లో ఎలా గెలుస్తుంది? ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు ఎవరికో చెప్పాలని నిలదీశారు.

బీఆర్ఎస్ అవినీతికి బీజేపీ నేతలు అండగా నిలుస్తున్నారన్నారు. మెట్రో, మూసి,రీజినల్ రింగ్ రోడ్డు లను అడ్డుకున్నది కిషన్ రెడ్డి కాదా? కేంద్రం అనుమతులు ఇప్పించని దద్దమ్మ కిషన్ రెడ్డి అని అన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేతలకు అంజన్న మాస్ వార్నింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 24: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పినందుకే తెలంగాణలో కుల గణన సర్వే ఈ రేవంత్ ప్రభుత్వం నిర్వహించిందని అంజన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. లేకుంటే వీళ్లు ఈ సర్వేనే చేసే వారు కాదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి బిహార్ మాజీ సీఎం లూలూ ప్రసాద్ యాదవ్ చెప్పిందకే తనకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కిందని ఆయన పేర్కొన్నారు.తనకు ఈ పదవి దక్కకుండా చేసేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అడ్డు తగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కేంద్ర మంత్రి కాకుండా వీళ్లే అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ఇక ఎన్నికల్లో ఓడిపోయే సమయంలో తనకు ఎంపీ టికెట్ ఇచ్చారని.. గెలిచే టైంలో మాత్రం తనకు ఎంపీ టికెట్ ఇవ్వలేదని మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేగా ఓడిపోయి ఎంపీగా పోటీ చేస్తారని.. మరి జీవన్ రెడ్డి ఒడిపోయాడని.. ఆయనకు ఎంపీగా టిక్కెట్ మళ్లీ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. పక్క పార్టీలోని దానం నాగేందర్‌ను తీసుకు వచ్చి ఎంపీ టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి భజన సంఘాలు వచ్చాయని వ్యంగ్యంగా పేర్కొన్నారు. తమకు ప్రాధాన్యత లేకుంటే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా రేవంత్ సారథ్యంలోని పార్టీలోని కీలక నేతలను అంజన్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు..

హైదరాబాద్, ఫిబ్రవరి 24: బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా హిందువులు అందరూ తప్పకుండా హిందువుల వద్దనే పూజ సామాన్లు కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. రోజుల తరబడి స్నానం చేయకుండా.. గొడ్డు మాంసం తిని అమ్ముతున్న వాళ్ల దగ్గర మహా శివరాత్రికి ఎలాంటి వస్తువులు కొనుగోలు చేయవద్దంటూ సంచలన కామెంట్స్ చేశారు.

## రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుంది

మహబూబాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు. ఇవాళ(సోమవారం) మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు.

**ఆ పనులను నిలిపివేసింది..**

పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు.బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.కేవలం రాజకీయం తప్పా పరిపాలనపై రేవంత్ సర్కారుకు దృష్టి లేదని చెప్పారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు.

**రేవంత్‌కు ఆ మాత్రం సోయి లేదు..**

ఏపీలో ఇదే పరిస్థితి ఏర్పడితే మద్దతు ధర కోసం సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ మాత్రం సోయి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోతే దాన్ని సందర్శించే సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని ఆగ్రహించారు. ప్రజలకు ఏం చేశారని ప్రచారం చేయడానికి వెళ్లారని నిలదీశారు. రైతు రుణమాఫీ ఎవరికీ పూర్తిగా కాలేదని చెప్పారు. రైతు భరోసా గ్రామాల్లో చాలా మందికి రాలేదని చెప్పుకొచ్చారు. రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వాపోయారు. క్వింటా మిర్చికి రూ .25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు చేస్తామన్న సాయాన్ని కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరద బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. వరదలొచ్చినా, కన్నీళ్లిచ్చినా, కష్టాలొచ్చినా అండగా ఉండేది గులాబీ జెండానే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కవిత డిమాండ్ చేశారు.

## శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు శుభవార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఈనెల 25 నుంచి 27 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 25వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ వరకు దేవరకొండ బస్ స్టేషన్ నుంచి బస్సులు నడుస్తాయని, డిపో పరిధిలోని ప్రయాణికులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేవరకొండ నుంచి శ్రీశైలానికి పెద్దలకు రూ.400, పిల్లలకు రూ.210 చార్జీలు ఉంటాయని తెలిపారు. ఈ బస్సుల్లో మహాలక్ష్మి పథకం మన రాష్ట్ర సరిహద్దు పాతాళగంగ వరకు వర్తిస్తుందని తెలిపారు.

## డాక్టర్లు, వైద్య సిబ్బందికి భారీగా వేతనాల పెంపు

కోల్‌కతా: రాష్ట్రంలోని వైద్యులు, వైద్య సిబ్బందికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుభవార్త చెప్పారు. వారి వేతనాలను గణనీయంగా పెంచుతున్నట్టు ప్రకటించారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన ఇటీవల రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన క్రమంలో మమతా బెనర్జీ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.ధోనో ధన్యో ఆడిటోరియంలో సీనియర్, జూనియర్ వైద్యులు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లతో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ, అన్ని స్థాయిల్లోని సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల వేతనాలను రూ.15,000 పెంచుతున్నామని చెప్పారు. కొత్త పే-స్ట్రక్చర్ ప్రకారం ప్రస్తుతం రూ.65,000 వేతనం పొందుతున్న డిప్లొమా హెూల్డింగ్ సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు ఇకనుంచి రూ.80,000 వేతనంగా పొందుతారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల వేతనం రూ.70,000 నుంచి రూ.85,000కు పెరిగింది. పోస్ట్-డాక్టొరల్ సీనియర్ డాక్టర్ల వేతనం రూ.75,000 నుంచి రూ.1 లక్షకు పెరిగింది.

ఇంటెర్న్‌లు, హౌస్ స్టాఫ్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీలు, పోస్‌డాక్టొరల్ ట్రైనీలు అందరికీ రూ.10,000 ఇంక్రిమెంట్ పెంచుతున్నట్టు కూడా మమతా బెనర్జీ ప్రకటించారు. గతంలోనూ సీనియర్, జూనియర్ రెసిడెన్స్ డాక్టర్లకు వేతనాలు పెంచామని, ఇప్పుడు మరోసారి వేతనాల రివిజన్ చేపట్టామని చెప్పారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో వైద్య వృత్తిలో ఉన్న వారు ఆర్థికంగా మరింత బలపడతారని అన్నారు.

**ఆ ఘటన దురదృష్టకరం**

గత ఏడాది ఆగస్టులో జరిగిన ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఘటన దురదృష్టకరమని మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలిని తన సోదరిగా పేర్కొంటూ ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నని అన్నారు. ఇలాంటి హేయమైన నేరాలు పాల్పడేవారికి కఠిన శిక్ష విధించాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. అత్యాచారాలకు పాల్పడే వారికి మరణశిక్ష విధించే 'అపరాజిత ఉమన్ అండ్ చైల్డ్ బిల్'ను 2024లో పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో ఆమోదించామని, ఆ బిల్లు ఇప్పటికీ రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురతెన్నులు చూస్తోందని తెలిపారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాకులు పి ఏ, శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**అక్షర విజేత నేలకొండపల్లి**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాకులు పి ఏ ఈ రోజు ఉదయం గుండెపోటుతో ఆకాల మృతిచెందిన శ్రీనివాస్ కు ( ఐసి డి ఎస్ డిపార్ట్మెంట్) వారు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జేర్రిపోతుల అంజని, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు,సూరపల్లి రామారావు...

## భట్టి విక్రమార్క పీఏ మృతికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ సంతాపం



**అక్షర విజేత ఖమ్మం:**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యక్తిగత సహాయకుడు (పీఏ) శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థీవదేహానికి పూలమాల వేసి ఘణనివాలులు అర్పించారు.ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్ధించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మా పట్టపొలంలోని గ్రామపంచాయతీ మొరీలను( డ్రైనేజీ) తొలగించండి.




**అక్షర విజేత: మిడ్జిల్:**

మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో సర్వేనెంబర్ 221 విస్తీర్ణం మూడు ఎకరాల రెండు గుంటలలో గ్రామపంచాయతీ సిబ్బంది సొంత పట్టా పొలంలో అక్రమంగా దౌర్జన్యంగా డ్రైనేజీని నిర్మించినారు. దీని ద్వారా రైతు కోడిగంటి నర్సమ్మ భర్త కీర్తిశేషులు రాఘువులు అక్రమ డ్రైనేజీ పైప్ లైన్ కనెక్షన్స్ నిర్మాణాన్ని తొలగించాలని అధికారులను వేడుకుంటున్నారు తమకు న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నారు.

## మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి

**-తాండూర్ నుండి టీజీ, ఆర్ టి ఎస్ బస్సులు ప్రత్యేకంగా నడపబడును**

**-ఆర్టీసీ డిఎం అధికారులు వెల్లడించారు**




**అక్షర విజేత, తాండూరు**

మహాశివరాత్రికి భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ప్రభుత్వం ప్రత్యేక బస్సులు తాండూర్ పట్టణం నుండి శ్రీశైల మహా పుణ్యక్షేత్రం ప్రత్యేక బస్సులు నడపబడును తాండూరు ఆర్టీసీ డిఎం సురేష్ కుమార్ ప్రతి సంవత్సరం లాగానే యధావిధిగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని అధికారులకు స్పష్టం చేశారు.ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పండుగ సందర్భంగా వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం నుండి తెలంగాణ ఆర్టీసీ సంబంధిత అధికారులను ఆదేశించారు. తాండూర్ నియోజక వర్గం విధిగా పల్లెల నుండి వెళ్లే భక్తులు తాండూర్ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపబడుచున్నాయి..బస్టాండ్ల వద్ద అధిక రద్దీ ఉన్నప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆ ప్రాంతాలలో ప్రత్యేక అధికారులను ఏర్పాటు ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఆదేశాలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జున పుణ్యక్షేత్రానికి ఈనెల 25, 26, 27వ తేదీన జరగనున్న మహాశివరాత్రి వేడుకలకు తెలంగాణ ప్రజలకు ఆర్టీసీ ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ లు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి







**-వెంకటేష్ పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ లు చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న నారాయణ,శ్రీచైతన్య ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి పి. డి. ఎస్. యూ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణ కాలేజీ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లుపాల్గోని మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమయమైంది. గల్లి గల్లికి మోడల్ స్కూల్స్ ,ఈ టెక్నో , ఫౌండేషన్ ,ఈ-టెక్నో, డిజీ, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యదేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కాలేజీ పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే కాలేజీ లను రన్ చేస్తూ కనీసం అర్హత లు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారు. రేకుల షెడ్ల నుండి మొదలుకొని, అప్ స్టేర్ బిల్డింగ్ లలో తరగతి గదులను నిర్వహిస్తున్నా అధికారులకు ఇవి కనిపించడం లేదా అని వారిని ప్రశ్నించారు. కాలేజీ లలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ నాసి రకమైన విద్యని అందిస్తూ వేలల్లో , లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నారు. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాల లు, చట్టవిరుద్ధంగాకరపత్రాలు,బ్యానర్లు,యాడ్స్ తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంతమంది పి ఆర్ ఓ లను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పంపిస్తున్నారు. దీనిని పి డి యస్ యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కావున తక్షణమే విద్యాశాఖ అధికారులు,పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చే ప డుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా పి డి ఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, సాధిక్, యశ్వంత్, నసీర్, అశోక్, అన్వేష్, గణేష్, మహేష్, రాజేష్, నరేందర్, రవి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములకు రక్షణ ఏది..

**-కళ్ళముందే కబ్జాకు గురవుతున్న చోద్యం చూస్తున్న అధికారులు.**

**- ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల అలసత్వం విడాలి.**

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం ఖమ్మం మున్సిపల్ కమిషనర్ కి సీపీఐ(ఎం) వినతి**



**అక్షర విజేత ఖమ్మం :**

ఖమ్మం నగరంలో ప్రభుత్వ భూములు పరిరక్షణలో అధికారులు అలసత్వం విడాలని, నగరంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం లు విమర్శించారు. సోమవారం ఖమ్మం నగరంలో ప్రభుత్వ ప్రధాన హాస్పటల్ స్థలాలు పరిరక్షించాలని ఖమ్మం నగర కమిషనర్ కు సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ స్థలాన్ని అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు చూసి చూడనట్టు ఉండడం సరైన కాదన్నారు. 70 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను వారసత్వం పేరుతో చేజిక్కించేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఇలానే కబ్జాల పర్వం కొనసాగితే నగరంలో ప్రభుత్వ భూములు మిగలవన్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. వందల కోట్ల విలువైన భూములను అన్యాక్రాంతానికి గురవుతుంటే జిల్లా యంత్రాంగం నిద్రపోతుందా అని విమర్శించారు. తక్షణమే జిల్లా మంత్రులు స్పందించి ప్రభుత్వ భూమి పరిరక్షణకు పూనుకోవాలన్నారు. భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, పత్తిపాక నాగ సులోచన, మండల కార్యదర్శులు బత్తిని ఉపేందర్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా

**-జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**

**-ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉంది.**

**- గ్రీవెన్స్ కు మీడియాను అనుమతిస్తాం.**

**-అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి**

**-టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మ జిల్లా కమిటీ వినతి**



**అక్షర విజేత ఖమ్మం:**

జర్నలిస్టుల సమస్యలను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తానని అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉందని, దీనిపై ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.

### ఇవీ సమస్యలు

ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి సమస్య సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలని కోరారు. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందన్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని కోరారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజా గ్రీవెన్స్ కు ఎలక్ట్రానిక్ మీడియాను అనుమతించక పోవడాన్ని ఆక్షేపించారు. ప్రజా ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే ఈ పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల దయనీయ స్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మోహన్ రావు, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, నాగుల్ మీరా, నాయకులు పారుపల్లి కృష్ణారావు, బంకా వెంకటేష్, వీసారపు అంజయ్య, చేబ్రోలు నారాయణ, జర్నలిస్టులు ఎస్ కే సుభాను, ఉపేందర్, ధనాలకోట రవికుమార్, వేలాద్రి, ఎల్. వీరారెడ్డి, ఇరుగు వెంకటేశ్వర్లు, పడిశాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారెడ్డి.. వనపర్తి ని జాగిరా...!

**-చిన్నారెడ్డి స్వార్థ రాజకీయం కోట్లు సంపాదించావు..!**
**-శవాలపై చిల్లర ఏరుకునేతినే చిన్నారెడ్డి.**
**-మా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.**
**-మాజీ ఎంపీపీ ప్రభావతి.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.



వనపర్తి పట్టణం తరుణి ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో మాజీ ఎంపీపీ ప్రభావతి. ఆమె పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డివి స్వార్థ రాజకీయాలని కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకున్నారని. జీవితకాలం రాజకీయం చేసేందుకు వనపర్తి నియోజకవర్గం మీ జాగీరు కాదని, 40 ఏళ్ల రాజకీయంలో నేడు కొత్త వ్యక్తులకు అవకాశం వస్తే చూసి ఓర్వలేక ఆపసోపాలు పడుతున్నావని గోపాల్పేట మాజీ ఎంపీపీ ప్రభావతి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పై విరుచుకుపడ్డారు.శవాలపై చిల్లర ఏరుకునేతినే సత్యశీలా రెడ్డికీ రాజకీయ బిక్ష పెట్టానని విమర్శించడం పై ఆమే తీర్వ స్థాయిలో ధ్వజమెత్తారు.తనకు తన భర్తకు భగవంతుడు కృపతో రాజకీయ పదవులు లభించాయే తప్ప నీలాంటి వ్యక్తుల వల్ల కాదని.మాలాంటి ఎంతోమంది కష్టపడితేనే నువ్వు ఎమ్మెల్యేగా, మంత్రిగా పదవులు అనుభవించావే తప్ప పార్టీ కోసం కష్టపడిన వారిని ఏనాడు పట్టించుకోలేదని ఆమె విమర్శించారులిబి నేటికీ నా సొంత గ్రామం పొలికే పహాడ్ లో ఎంతోమందికి అన్నం పెడుతున్నానని నువ్వు నీ సొంత గ్రామం తిరుమలాపురంలో ఒక్కరికైనా భోజనం పెట్టావా అని ప్రశ్నించారు వెంట ఉన్న కార్యకర్తలకు కనీసం మంచి నీళ్లు ఇవ్వని కుసంస్కారివి నువ్వని, మంది ఇంట్లో రొట్టెలు చేస్తే తినే నీకు మా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు పోల్కే పహాడ్ లో ఏకగ్రీవం చేసిన అన్నావే అది నా గ్రామ ప్రజల దీవెన తప్ప నీ గొప్పతనం లేదని ఆమే అన్నారు నువ్వు మా ఊరిలో ఏకగ్రీవం చేయడం కాదు నీ తిరుమలపురంలో ఏకగ్రీవం చేసి నీ విజ్ఞతను నిరూపించుకోవాలని ఆమె సవాల్ విసిరారు ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు పదవులు దక్కవు కాని నీ కుమారుడికి పదవులు ఏ విధంగా కట్టబెడుతున్నారో చెప్పాలన్నారు నీ కుమారుడి కంటే సీనియర్లు పార్టీ కోసం పని చేసిన వారు ఎవరు మీకు కనబడరా...? అని ఆమె ప్రశ్నించారు ప్రస్తుత వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేఘరెడ్డి కేవలం 14 నెలల్లో 850 కోట్ల అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకువచ్చారని.నీలాగా ఆయనకు మంత్రి పదవులు దక్కితే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని ఓర్వలేక నేడు ఆయన అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని ఆమె దుయ్యబట్టారు నడవ చేతగాని 70 ఏళ్ల నువ్వు నాయకులను కార్యకర్తలను సర్వనాశనం చేసి నేడు పదవులు అనుభవించడం నీ స్వార్థ రాజకీయానికి ఓ తార్కానమన్నారు ఇప్పటికైనా స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిలో పోటీపడి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేదేందుకు సహకారం అందిస్తే బాగుంటుందని, అప్పుడే నిన్ను నియోజకవర్గ ప్రజలు అభిమానిస్తారు ప్రేమిస్తారని ఆమె సూచించారు మరోసారి నా కుటుంబం జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు






# రాజీవ్ ట్రోఫీతో ప్రారంభమైన జట్లు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి




**-క్రికెట్ రంగంలో రాణించాలనుకునే యువతకు ఎల్లవేళలా సహకారం ఉంటుంది.డాక్టర్ ఎ.జీ.వి.ప్రవీణ్ కుమార్.**
**-క్రికెట్ కోచ్ మతీన్ సేవలు అభినందనీయం.**
**-రాజీవ్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.జీ.వి. ప్రవీణ్ కుమార్ సినీనటి స్వప్న చౌదరి అమ్మినేని.**

అక్షర విజేత ఖమ్మం :

క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ఆడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఆడే విధంగా కృషి చేయాలని ప్రముఖ సినీ నటి స్వప్న చౌదరి అమ్మినేని, ప్రముఖ ఈఎన్ టీ వైద్యులు ఎం జి వి ప్రవీణ్ కుమార్ అన్నారు.. ఆదివారం ఫైనల్ కు చేరిన జట్లలో ఖమ్మం అర్బన్, నేలకొండపల్లి జట్లు తలపడగా ఖమ్మం అర్బన్ జట్టుపై నేలకొండపల్లి జట్టు 19.4 బంతుల్లో 129 పరుగులతో విజయం సాధించిందని, మరోసారి టోర్ణమె%శీ%ట్ జరిగినపుడు ఖమ్మం జట్టు విన్నర్ స్థానంలో వుండే విధంగా కృషి చేయాలని, గెలుపొందిన విన్నర్, రన్నర్ జట్ల క్రీడాకారులకు వారు దివంగత బాబురావు రోలింగ్ ట్రోఫీని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు..ఈసందర్భంగా డాక్టర్ ఎంజీవి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. క్రికెట్ రంగమంటే తనకి ఎంతో ఇష్టమని. గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీనియర్ క్రికెట్ కోచ్ అనుభవజ్ఞుల ఆధ్వర్యంలో జరిగే టోర్నమెంట్లకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు.. అనంతరం సినీ నటి స్వప్న చౌదరి అమ్మినేని మాట్లాడుతూ.. మన ఖమ్మం జిల్లా ఉద్యమాలకు, కళాకారుల ఘుమ్మం అని, క్రీడాకారులకు కూడా ఖమ్మం వేదిక గా మారిందని, అభివర్ణించారు..తాను కూడా ఖమ్మం బిడ్డనేనని ఇక్కడే చదివానని.. ప్రస్తుతం సినిమా రంగంలో, యాంకరింగ్ రంగంలో కొనసాగుతున్నానని పేర్కొన్నారు.. ఖమ్మం జిల్లాకు చెందిన క్రికెట్ క్రీడాకారులు భారతదేశ సందర్భంగా ఆడుతూ ఖమ్మంతో పాటు భారతదేశానికి ఖ్యాతిని




తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.. క్రికెట్ క్రీడను ప్రోత్సహించడంలో కోచ్ మతిన్ ప్రముఖ వైద్యులు ఎంజీవి ప్రవీణ్ కుమార్ సేవలు ప్రశంసనీయమని ఆమె అన్నారు. అనంతరం జర్నలిస్టులు జానీపాషా, టీఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ.. ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమైన రాజీవ్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ 17వ క్రికెట్ టోర్నమెంట్ సక్సెస్ లో కీలక భూమిక నిర్వాహకులు మహమ్మద్ మతీన్ దేనని వారు అభివర్ణించారు.. టోర్నమెంట్ సహకారంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎంజీవి ప్రవీణ్ కుమార్ సహకారం మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు..అనంతరం సినీనటి స్వప్న చౌదరి అమ్మినేని కు డాక్టర్ ప్రవీణ్ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం కోచ్ మతీన్ మహమ్మద్ మతిన్ సినీనటి స్వప్న చౌదరి కు డాక్టర్ ఎంజీవి. ప్రవీణ్ కుమార్ కు జర్నలిస్టులకు ఘనంగా సత్కరించారు. డి వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి సహకారం అభినందనీయం అని, అందుకు వారికి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులు సినీనటి రాకతో హర్షద్వారాలు చేస్తూ సెల్ఫీలు దిగుతూ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సిద్ధు,అంజలి,ఇబ్రహీం నాగి వెంకటేష్, తిలక్, సతీష్, శోభన్, యువర్ ఎంపైర్లు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# భ ట్టి విక్రమార్క పిఏ శ్రీనివాసరావు భౌతిక గాయానికి నివాళులర్పించిన టిజి ఓస్ అసోసియేషన్

అక్షర విజేత ఖమ్మం :

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వ్యక్తిగత సహాయకుడు మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సీనియర్ సహాయకుడు తక్కెల్లపల్లి శ్రీనివాస్ రావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని టీజీవోస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ అన్నారు. ఖమ్మం జిల్లా ఉద్యోగులు సంక్షేమం కోసం ఎప్పుడు వెళ్ళినా సంఘ నాయకులకు ఉద్యోగులకు అండగా ఉండేవారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్జీవో నాయకుడుగా ఉండి అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగింది.. అలాంటి నిస్వార్ధమైన వ్యక్తిని కోల్పోవడం ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు తీవ్రని లోటు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. వారి కుటుంబానికి టీజీవో అసోసియేషన్ అండగా ఉంటుందని తెలియజేశారు. వారి భౌతిక కాయానికి జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి టీజీవో ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు . జి. ఉషాశ్రీ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యం రమేష్ టీజీవో హౌస్ బిల్డింగ్స్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి . విజయ్ కుమార్ టి జి ఓస్ అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ శేషు ప్రసాద్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు నివాళులు అర్పించారు.



## ఇన్సూరెన్స్ చెక్కును పంపిణీ చేసిన వున్నం బ్రహ్మయ్య

**- పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సహకారంతో**



అక్షర విజేత నేలకొండపల్లి

రాష్ట్రంలో బిఆర్ఎస్ సభ్యుల కుటుంబాలకు పార్టీ భరోసాగా నిలిచే కార్యక్రమాన్ని పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య అన్నారు.నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం గ్రామానికి చెందిన మాతంగి అశోక్.ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారికి బిఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ సమూహ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల రూపాయల చెక్కును. పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య నేడు నేలకొండపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో వారి తండ్రి మాతంగి దుర్గాప్రసాద్ కి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి 'నేనున్నా'నంటూ మన బి ఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసాగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. దీనివల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ నంబూరి సత్యనారాయణ,వంగూరి మహేష్,గుగులోతు నాగయ్య, బొల్లికొండ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి.

**-జర్నలిస్టులకు కొత్తగా ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టాలి.**
**-జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి**
**-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్.**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్దిగారి స్వామి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

వనపర్తి జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సోమవారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్న లిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలి. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలి. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలు అయ్యేలా చొరవ తీసుకోవాలి. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైంది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా వేసింది. వెంటనే అర్హులైన జర్నలిస్టు లందరికీ కొత్త కార్డులివ్వాలి. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలి.రాష్ట్రంలో జర్నలిస్టుల పై దాడులను అరి కట్టాలి. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి.మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలి.అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలి. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ఆదిత్యా పరా శ్రీ స్వామి కి ఘనస్వాగతం

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.



వనపర్తి జిల్లా కేంద్రానికి, శ్రీ శ్రీ ఆదిత్యా పరా శ్రీ స్వామి,తన కరకమలములచే, కుంభమేళాకు వెళ్ళని,ప్రజలకు, భక్తులకు,అక్కడి నుండి తెచ్చిన జలానికి,మలినం తీసి,తను మంత్రోపదేశం చేసిసంప్రోక్షణ చేశారు.ఈ సందర్భంగా ఎన్నో పనులు వున్నప్పటికీ,వనపర్తికి సమయం సమయం ఇచ్చి,స్వామి కి, పెంటగాన్ ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు,ప్రముఖ సామాజికవేత్త, పోచా రవీందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ జి . జే శ్రీను దాడి యోగానంద రెడ్డి , కోళ్ల వెంకటేష్ ,కంది రమణ, సునందన్ గౌడ్,జాత్రు నాయక్ గా తదితరులు,ఘనస్వాగతం ఘన స్వాగతం పలికారు ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం,అందరికీ సాధ్యం కాదని,ఇలాంటి ఆలోచన సజ్జనులకే వస్తుందని,ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన పోచ రవీందర్ రెడ్డి గని స్వామిజీ ,అభినందించారు.144 సంవత్సరాలకు ఒక్క సారి వచ్చే కుంభామేలాకు అనివార్య పరిస్థితుల్లో వెళ్ళలేని వాళ్ళకి, ఈ సంప్రోక్షణ ద్వారా సుఖసంతోషాలు చేకూరుతాయని,అక్కడికి వచ్చిన ప్రజలకు స్వామి సంప్రోక్షణ చేశారు. కార్యక్రమ అనంతరం,పోచా రవీందర్ రెడ్డి స్వగృహానికి విచ్చేసిన,శ్రీ శ్రీ ఆదిత్యా పరా శ్రీ స్వామి కి, శాలువా కప్పి,ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో,మాజీ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్ రెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, జగత్ పల్లి.సుఖేందర్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, పిచ్చయ్య సార్,చంద్రాయుడు,మారం బాలకృష్ణ శెట్టి,రాకాసి శ్రీనివాస్ రెడ్డి,బీ.రాంమోహన్,చీర్ల రాజేందర్,వంశీ,పవన్ కుమార్,రవికిరణ్,ఇటిక్యాల శ్రీకాంత్ తదిరులు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారులి.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పి. ఏ తక్కెలపల్లి శ్రీనివాసరావు భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**అక్షర విజేత ఖమ్మం :**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాకులు తక్కెలపల్లి శ్రీనివాస్ రావు సోమవారం ఉదయం గుండెపోటుతో ఆకాల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ మొదలగువారు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ కాలనీ సమస్యలు పరిష్కరింస్తాము అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మల్ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

జర్నలిస్ట్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తామని జర్నలిస్టులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మంచాల జర్నలిస్ట్ సీతారాంపేట్ కాలనీ సమస్యలపై సోమవారం ఉదయం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి కి ఆయన నివాసం హైదరాబాద్ లోని తిరుమల హిల్స్ లో ప్రతేకంగా కలసి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీ సమస్యలు అన్ని సమస్యలు పరిష్కరింస్తాము అని జర్నలిస్ట్ లకు హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ లో కరెంట్, మంచి నీరు ఇతర సమస్యల గురించి జర్నలిస్టులు ఎమ్మెల్యేతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు ఆర్.కె.కృష్ణ, పల్లటి జగన్, చెరుకూరి మల్లేష్, పాండురంగారెడ్డి, హనుమంతు సుదర్శన్, అల్లంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ ఆలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాల నిర్వహణ



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదురుగా గల శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి ఆలయం నందు శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇవొ లక్ష్మణరావు, ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్రశర్మ అన్నారు. సోమవారం నాడు ఆలయం వద్ద శివరాత్రి ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిబ్రవరి 26 వ తేదిన మహా శివరాత్రి రోజున ఉదయం 4 గంటల నుండి ఆలయంలో రుద్రాభిషేకాలు జరుగుతాయని అన్నారు. పిబ్రవరి 27 వ తేది గురువారం నాడు ఉదయం రుద్రాభిషేకాలు, రాత్రి శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారి స్వామి వారి కళ్యాణం వైభవంగా జరుగుతుందని వారు అన్నారు. గురువారం రాత్రి 7:30 కు స్వామి వారిని అమ్మవారిని భాజాభజంత్రీలతో బొద్రాయి బజార్ నందు గల కళ్యాణ మండపం వద్దకు తీసుకుని వెళ్లడం జరుగుతుందని అన్నారు. రాత్రి 8 గంటలనుండి 10 గంటల వరకు స్వామి వారి కళ్యాణం కన్నులపండువగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పిబ్రవరి 28 వ తేదిన ఉదయం రుద్రాభిషేకాలు, మధ్యాహ్నం పూర్ణాహుతి కార్యక్రమం, అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. శుక్రవారం నాడు సాయంత్రం స్వామి వారిని అమ్మవారిని అలంకరణ చేసిన నందివాహనం పై పట్టణ వీధులలో శోభాయాత్ర కన్నులపండువగా జరుగుతుందని అన్నారు. శుక్రవారం రాత్రి 9 గంటల నుండి అన్నపూర్ణ దేవికి కుంకుమ అర్చనలు నిర్వహిస్తామని, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, తమవంతు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

# సమస్య పరిష్కరించకపోతే అధికారులకు మెమొరాండం ఇచ్చి విధులు బహిష్కరిస్తాం.





**-మెయిన్ గేట్ దగ్గర ధర్నా చేస్తుంటే దొడ్డిదారిన వెళ్లిపోయిన జిల్లా కలెక్టర్.**

**-ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి.**

**-సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

సీఐటీయూ తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల కలెక్టర్ ఆఫీస్ ముందు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న అధ్యక్షతన సోమవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం పట్టించుకోని సందర్భంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన టెంట్ల దగ్గరికి వచ్చి మహిళలు రోడ్డుమీదికి వచ్చి ధర్నాలు చేయడం దుర్మార్గం కాబట్టి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పాడు, అదే మాదిరిగా ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తానని చెప్పారు, ఇప్పటికీ 15 నెలల కాలం అవుతున్న వేతనం జోలి మాట్లాడట్లేదు, అంతేకాదు గత ఆరు నెలల కాలం నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనము, పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తుంది రాష్ట్రం మొత్తంలో 9వ తరగతి పదవ తరగతి పిల్లల బిల్లులు కూడా ఇవ్వట్లేదు ఈ సమస్య పరిష్కారం చేయమని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్, ప్రభుత్వ అధికారులు బయటికి వచ్చి కార్మికుల గోస విని వారి సమస్యలు పరిష్కారం చేయమని చెప్తే ఏమాత్రం పట్టించుకోకుండా కలెక్టర్ మేము గేటు దగ్గరికి వచ్చి కార్మికులతో మాట్లాడే పరిస్థితి లేదు అని సిఐటియు నాయకులతో దుర్మార్గంగా మాట్లాడడం దారుణం దాంతోపాటు మెయిన్ గేట్ దగ్గర ధర్నా చేస్తుంటే కలెక్టర్ దొడ్డిదారిన వెళ్లిపోయారు అయినా సరే అయినా సరే కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గేట్ దగ్గర మొరపెట్టుకొని కూర్చున్న కార్మికులతో కలెక్టర్ ఆఫీస్ అధికారులు కొంతమందితో చర్చలు జరిపారు. రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారం చేయకపోతే రాతపూర్వకంగా ప్రభుత్వ అధికారులందరికీ మెమరాండం సమాచారం ఇచ్చి విధులు బహిష్కరించి సమస్య పరిష్కారం చేసేంతవరకు కలెక్టర్ ఆఫీస్ ముందే ధర్నాకు పోనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, బుట్టి బాలరాజు, పెంటయ్య, రంగారెడ్డి జిల్లా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు. గణేష్, అండాలు, అలివేలు, సరిత, సావిత్రి, కవిత, అక్కమ్మ, రాజేష్, నరేందర్, నర్సింగ్ రావు, వీరితోపాటు జిల్లా నలుమూలల నుండి 400 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం.




**-రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి.**

**-పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు చెల్లించకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు సింహాద్రి అన్నారు. సోమవారం పిడిఎస్యు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా 8వేల కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం మీదనే ఆధారపడి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నారని, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ లు పూర్తయిన వారి సర్టిఫికెట్లు తీసుకోలేకపోతున్నారని, రియంబర్స్మెంట్ నిధులు చెల్లించకపోతే ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అదేవిధంగా వచ్చే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగ అభివృద్ధికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు, మహేష్, నవీన్, వినయ్, పవన్, రాజు,గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని స్కూళ్లలో షీ టీం ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేస్తాం







**-విద్యార్థి దశ చాలా కీలకమైనది**

**-మహిళల భద్రతకు షీ టీం అండ**

**-మహిళ పోలీస్ ఇన్స్పెక్టర్ దుర్గ**

**అక్షర విజేత కొండపాక**

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో షీ టీం ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్టు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్ పెక్టర్ దుర్గా వెల్లడించారు. కొండపాక మండలం ఖమ్మం పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పలు అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రతకు షీ టీం అండగా ఉంటుందని పేర్కొన్నారు.విద్యార్థి దశలో సమయం వృధా చేయవద్దని సమయం ఎంతో విలువైనదన్నారు.విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమన్నారు.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దన్నారు. అన్ని స్కూళ్లలో షీ టీం ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన వెంటనే ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్ కీ షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు.సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిదన్నారు.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, సెల్ ఫోన్ కు దూరం ఉండాలని సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని దానికి అలవాటు పడి బానిసలు కావద్దన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని కష్టపడి చదువుకోవాలని సూచించారు. అలాగే మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,షీటీమ్ విధుల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి .సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ. భరోసా సెంటర్ సిబ్బంది హరిత, సౌమ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

## -ఎం సి పి ఐ (యూ ).

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి




ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సూర్యాపేట లో కామ్రేడ్ పోతుగంటి కాశి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న వస్కుల మట్టయ్య సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న టిఎస్ యు టిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఎం సి పి ఐ (యూ )పార్టీ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు. గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5% పిఆర్ సి ఇస్తామంటె 30% సాధించడంలో వారు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించేటట్లు చేసిన ఘనత వారిదే అన్నారు పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు. రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండే అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని గెలిపించాలని ఎంసీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్ చంద్రకళ నలుగురి రమేష్ ఏపూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు

# శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు మర్పడగ క్షేత్రం ముస్తాబు

### -నేటి నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు

### -ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

అక్షర విజేత కొండపాక





కోరిన కోరికలు తీర్చే భక్తుల కొంగుబంగారమై విలసిల్లుతున్న కొండపాక మండలం మర్పడగ విజయ దుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి మూడు రోజుల పాటు వైభవంగా జరుగుతాయి. వందల సంవత్సరాల చరిత్ర తో ఎంతో ప్రాశస్తం కలిగిన ఈ క్షేత్రంలో ప్రతి దినం నిత్య పూజలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయి. శివరాత్రి మహోత్సవాలకు దేవాలయం లో అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలను ఆయన వివరించారు. మంగళవారం గణపతి పూజ, స్వస్తివాచనం, ప్రధాన కలశ స్థాపనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం రామం భజే శ్యామలం, కృష్ణం వందే జగద్గురుం సంస్థల ఆధ్వర్యంలో విబుధ సంసర్గ మర్పడగ విజయదుర్గ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం వాహనాలు, బండ్ల ప్రదర్శన దేవాలయం చుట్టూ తిరుగుతాయన్నారు. సాయంత్రం ప్రదోష పూజ, మంత్రపుష్పం, మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగాలు జరుగుతాయన్నారు. శివరాత్రి సందర్భంగా బుధవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రదోష పూజ, స్వామివారి ఎదుర్కోలు, రాత్రి శివ కళ్యాణం, లింగోద్భవ కాలం మహాభిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. గురువారం రుద్రాభిషేకం నందీశ్వరునికి అనంత ఘటాభిషేకం



జరుగుతాయని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రతి కార్యకర్త ప్రతిపక్ష నాయకులను దీటుగా ఎదుర్కోవాలి ఎమ్మెల్యే జారే





అక్షర విజేత దమ్మపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల సమీక్షా సమావేశం నిర్వహించిన. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని రాజకీయ పార్టీలు అన్నాక చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అధిగమిస్తూ ముందుకెళ్లాలి.త్వరలో రోబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించాలి అందుకోసం గ్రూపులకు వర్గాలకు తావివ్వకుండా సమిష్టిగా కలిసి పని చేయాలి.మన పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 14 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి.గ్రామశాఖ అధ్యక్షులుగా ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కాబడిన వారు గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి వారిని చైతన్య పరుస్తూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ పార్టీని మరింత పటిష్టంగా తయారు చేయాలని పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుంది పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన వారికి అవకాశాలు వాటంతట అవే వస్తాయని అన్నారు.గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసి కొత్తగా ఎన్నుకోబడిన గ్రామ కమిటీ అధ్యక్షులను సాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ.కూన చిన్నారావు. జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్. పణి. నార్లపాటి రాములు.దాది వెంకటేశ్వరరావు. కొవ్వాసి దుర్గారావు. తదితరులు పాల్గొన్నారు,

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

### - టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు లొట్టి శ్రీను ఆధ్వర్యంలో

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

నారాయణపేట జిల్లాలో మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ సిక్త పట్నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై దాడులను అరికట్టాలని , ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వెంటనే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయాల నుంచి ఇంటి వరకు రాత్రిపూట రవాణా సదుపాయం కల్పించాలని విన్నవించారు. అలాగే ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ విధానం కూడా అమలు చేయాలని తెలిపారు.అక్రిడిటెషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టి. మాధవ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు యాదయ్య, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నారాయణ, జిల్లా



ఉపాధ్యక్షులు నర్సింలు, కోశాధికారి లింగం, టిబిజెఏ జిల్లా అధ్యక్షులు ఎజాజ్ సోఫీ, మోహన్ రాజ్, శివ, ఇమామ్, బాల్ రాజ్, కేవీ. నరసింహ, వి. శ్రీనివాసులు, ఏ. ఆంజనేయులు, వై. నర్సింలు, ఆనంద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వరాల వసంతం - శుభాలమాసం- పవిత్ర రంజాన్ మాసానికి స్వాగతం

-మహమ్మద్ ముజాహిద్




అక్షర విజేత ఖమ్మం :

ఒకరి తప్పును పెద్దమనసు చేసుకుని క్షమించడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు! అలాగని అసంభవం, అసాధ్యం అంతకన్నా కాదు! తమ మిత్రులతో స్నేహం చెడిందంటే నెలల తరబడి మాట్లాడరు. ఒక్కోసారి సంవత్సరాల తరబడి ముఖాలు చూసుకోరు. కాస్త శ్రద్ధ చూపితే మనసుకు అయిన గాయం కూడా త్వరగానే మానుతుంది. గుండెల్లో గూడుకట్టుకున్న కల్మషాల మురికిని ఎప్పటికప్పుడు శుద్ధి చేసుకోవాలి. ఎంతటి వారినైనా క్షమించే విశాల హృదయం పెంపొందించుకోవాలి. మన హృదయాలను, మన పాపాలను కడిగేసే ఓ అతిథి మన ఇంటికి రాబోతున్నాడు. ఆ అతిథి మనకు నిగ్రహం నేర్పుతాడు. ఆగ్రహంపై అదుపు సాధించడం ఎలాగో చెబుతాడు. ఆకలిని అణగదొక్కడం ఎలాగో వివరిస్తాడు.మనపై మనం అదుపు సాధించడమెలాగో తర్ఫీదునిస్తాడు. ఆ అతిథి కోసం కోట్లాది మంది ముస్లింలు నెల రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు. ఆ అపూర్వ అతిథిని స్వాగతించేందుకు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఆ అనుకోని అతిథి మరెవరో కాదు వరాల వసంతం.. శుభాల మాసం.. పవిత్ర రమజాన్. ఆకాశంలో రమజాన్ నెలవంక కనిపించగానే కోట్లాది ముస్లింల మోములు మెరిసిపోతాయి.గుండెల్లో ప్రేమ ఉప్పొంగుతుంది. కల్మషాలన్నీ కడిగేసుకుంటారు. 'భాయి..భాయి' అని ఒకరినొకరు హృదయాలకు హత్తుకుంటారు. ప్రేమ, దయ, కారుణ్యం పొంగుతాయి. ఒకరిపట్ల ఒకరికి సానుభూతి అలవడుతుంది. నెలరోజుల ఉపవాసాలకు సంసిద్ధులవుతారు. బద్ధ విరోధులను సైతం ప్రేమించే తర్ఫీదు ఈ ఉపవాసాలు నేర్పుతాయి. సహెరీ, ఇఫ్తార్ సందళ్లు ప్రేమ, ఆప్యాయతలకు వేదికలవుతాయి.

## కత్తితో బెదిరించి మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ - దొంగను పట్టుకున్న స్థానికులు

అక్షర విజేత కొండపాక




మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ చేసి వెళ్తుండగా దొంగను స్థానికులు గమనించి పట్టుకున్న సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులోని రాజీవ్ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... తిమ్మారెడ్డిపల్లి పరిధిలోని సార్లవాడకు చెందిన మల్లం నరసింహులు ఇంట్లో శుభ కార్యక్రమం ఉండగా వారి బంధువు నంగునూరు కు చెందిన సుగుణ ఆదివారం వచ్చింది. సోమవారం ఉదయం తిరిగి వెళ్లేందుకు సార్లవాడ నుంచి కొమరవెల్లి కమాన్ వద్దకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ఆమెను వెంబడిస్తూ వచ్చిన ఒక వ్యక్తి కత్తి చూపి బెదిరిస్తూ ఆమె మెడలో నుంచి పుస్తెలతాడు తెంపుకొని పరారయ్యాడు. దాంతో ఆమె అరుపులు వేయడంతో ఈ విషయాన్ని గమనించిన అక్కడే ఉన్న స్థానికులు వెంబడించి చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

## యువత చెడు వేసనాలకు దూరంగా ఉండాలి. -గ్రీన్ ఫార్మాసిటీ సిఐ లిక్కీ కృష్ణంరాజు.




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమవారం బేగరి కంచ గ్రామంలో ఆన్లైన్ గేమ్స్ , డ్రగ్స్, చెడు వేసనాల గురించి పేకాట ఇతర వ్యసనాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ గేమ్స్ వల్ల యువత సూసైడ్ చేసుకుంటున్నారని అలాంటి గేములకు ఎవరు అలవాటు పడవద్దు అని అదేవిధంగా డ్రగ్స్ ఇతర మత్తు పానీయాలకు అలవాటు పడిందని సూచనలు ఇవ్వడం జరిగింది. గ్రామంలోని వ్యక్తులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యలు వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని తెలిపారు. యువతను చెడుదారి పట్టిస్తున్నాయని సైబర్ నేర్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తేజంరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాచారం సిఐ పై బదిలీ వేటు.

## -నూతన సీఐగా నందీశ్వర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-


నూతన సీఐగా నందీశ్వర్ రెడ్డి.

70 ఏండ్ల వృద్దురాలిపై జరిగిన అత్యాచార యత్నం విషయంలో కేసు నమోదు చెయ్యకుండా నిర్లక్ష్యం వహించిన కారణంగా యాచారం సిఐ పై వేటు పడింది. రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ సిఐ నర్సింహ రావు పై బదిలి వేటు వేసి, సిసిఎస్ మల్కాజిగిరి కి అటాచ్, యాచారం సిఐ గా నందీశ్వర్ రెడ్డి ని నియమిస్తు రాచకొండ సిపి సుదీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. నూతన సీఐగా నందీశ్వర్ రెడ్డి బాధ్యతలు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేస్తామన్నారు. అసాంఘిక కార్యక లాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామ న్నారు.గుట్కా, పేకాట, గంజాయిపై, ఉక్కు పాదం మోపనున్నట్లు ప్రజలు సహకరించాలని కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరూ టీఎస్ జేయు లో సభ్యత్వ నమోదు చేసుకోవాలి

## -తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం.



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను ప్రారంభించారు. కాకతీయ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు చేసి రసీదు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పట్ల టి.ఎస్.జే.యూ యూనియన్ నిరంతరం పనిచేస్తుందాన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వం పొందిన ప్రతి సభ్యునికి రూ.5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టు ఉపయోగించుకోవాలని,జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను పొందాలని సూచించారు. జర్నలిస్ట్ ల హక్కుల సాధనే లక్ష్యంగా అందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే యూనియన్ లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.జె.యూ సంయుక్త కార్యదర్శి కడపాక రవి, కోశాధికారి శేఖర్ నాని,జిల్లా సంయుక్త కార్యదర్శి,బొచ్చు భూపాల్,ఈసి నెంబర్లు కె.దేవేందర్, బొల్లపెల్లి జగన్,మారపెల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరిన శివ స్వాములు



అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

ఈరోజు జాక్లేర్ శివ స్వాములు 41 రోజులు దీక్ష పూర్తి చేసుకుని ఈరోజు జ్యోతిర్ముడి కట్టుకొని కనీసం 60 శివ స్వాములు శ్రీశైల క్షేత్రానికి బయలుదేరినారు.
ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున గ్రామస్తులు ప్రజలు వారికి అన్ని విధాల ఏర్పాట్లను సూచిస్తూ గ్రామ శివ స్వాములకు శ్రీశైల క్షేత్రానికి బయలుదేరడానికి అన్ని విధాలుగా గ్రామస్తులు గ్రామ యువకులు ప్రజలు సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు అట్లాగే శివ స్వాములు భీమ్సేన్ గురుస్వామి ఆలయ అర్చకుడు జంగం సుగురయ్య స్వామి గురుస్వాములు శివ స్వాములు పాల్గొనడం జరిగింది.

# అక్రమంగా భూకబ్జాలు ఆగని మాఫియా దారులు



అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

అక్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖ నోటీసులు ఇచ్చిన ఆగని కబ్జాలు. చోద్యం చూస్తున్న మున్సిపల్ శాఖ. చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉధృతం.కె.విజయరాములు.సిపిఐ జిల్లా కార్యదర్శి. భూ కబ్జాదారుల మాఫియా మాయాజాలంలో ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రోడ్లకు కూడ వదలడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు ధ్వజమెత్తారు.సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీ ఎదుట అక్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖను విడుదల చేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా కే. విజయరాములు మాట్లాడుతూ:-ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అమరచింత మెయిన్ రోడ్డు పక్కన 504,505 సర్వే నంబర్లలో ప్లాట్లకు సంబంధించిన ఇరవై ఫీట్ల రోడ్డుపై ప్రముఖ రాజకీయ నేత,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాస్ అక్రమంగా భవనం నిర్మించడానికి పిల్లర్లు నిర్మించడం చాలా బాధాకరమని అన్నారు. ఇట్టి అక్రమ కట్టడాలపై సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తే కమిషనర్ నోటీసులు జారీ చేశారని కానీ అక్రమ కట్టడాల నిర్మాణం మాత్రం ఆగడం లేదని వాపోయారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్న ప్రభుత్వాధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు లేవన్నారు. ప్రభుత్వ స్థలాలు భూములు అన్యాక్రాంతం అయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని ప్రభుత్వం చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం విచారకరమన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీహరి, అబ్రహం, మోష, భాస్కర్, కుతుబ్, సురేష్,





# చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలను తిలకించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు






## -సాద రంగా ఆహ్వానించిన టోర్నమెంట్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస్

అక్షర విజేత ఖమ్మం టౌన్ :

సోమవారం సాయంత్రం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న 'చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏ.ఐ.టి.ఏ నేషనల్ మెన్స్ ఓపెన్ టోర్నమెంట్' పోటీలను తిలకించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు. సాదరంగా ఆహ్వానం పలికి న టి టి టోర్నమెంట్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస్. మంత్రి తుమ్మల క్రీడాకారులతో కోర్టు ప్రాంగణం అంతా కలయ తిరిగి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నగర మేయర్ పూనుకొల్లు నీరజ,కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలి నేని నరేంద్ర,తుపాకుల ఎలగొండ స్వామి , టోర్నమెంటు నిర్వాహకులు చల్లపల్లి శ్రీనివాస్, డి వై ఎస్ ఓ సునీల్ రెడ్డి ట్రెజరర్ సత్యనారాయణ మరియు వివిధ రాష్ట్రాలు జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకి రామప్పలో ఏర్పాట్లు పూర్తి





## - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.


## -జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో కొలువు దీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం సాయంకాలం శ్రీ రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పటు చేయడం జరిగిందని మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. సాయంకాలం ఐదు గంటల అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను పురస్కరించుకొని సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటు తోపాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, డి.ఎస్.పి రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి కలెక్టర్ జితేష్ వి పాటిల్



అక్షర విజేత కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.చర్ల మండలం వీరాపురం గ్రామానికి చెందిన కర్ల నాగేశ్వరరావు.తండ్రి బతకయ్య వీరాపురం గ్రామంలో సర్వే నంబర్. 22/2 లో 49-50 సెంట్ల భూమిని సరిహద్దులు తెలుసుకొనుటకు ఇప్పటికే చర్ల తాసిల్దార్ కార్యాలయంలో.దరఖాస్తు చేసి వున్నానని కావున వీరాపురం గ్రామంలో నాకు సంబంధించిన భూమిలో సర్వే నిర్వహించి సరిహద్దులు చూపించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం చర్ల తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.అన్నపురెడ్డి పల్లి మండలం పెంట్లం గ్రామానికి చెందిన బొమ్మ కంటి కుమారి. తండ్రి.నరసింహ గత 25 సంవత్సరాలుగా పూరి ఇంటిలో నివసించుచున్నామని. తాజాగా జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే లిస్టులో నా యొక్క పేరు నమోదు కాలేదని నాది తాటాకు ఇల్లు కానీ సర్వే చేసేవారు ఇంటి ఫోటో తీయకుండా సిమెంట్ కాంక్రిట్ స్లాబ్ అని తప్పుగా నమోదు చేసినారని ఇందిరమ్మ ఇళ్ల లిస్టు అర్హుల జాబితాలో ప్రాధాన్యత కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ కు ఎండార్స్ చేశారు.బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి వెంకటేశ్వర్లు. తండ్రి వీరయ్య 2008 డీఎస్సీ పరీక్షలు రాసి ఉతిర్ణత సాధించానని కానీ ఇప్పటి వరకు నాకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేవని నాకు %ూ+ు% కాంట్రాక్టు టీచర్ పోస్ట్ ఇప్పించగలరని మా కుటుంబాన్ని ఆదుకోగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి అండర్స్ చేశారు. కొత్తగూడెం హనుమాన్ బస్తీకి చెందిన పాక వెంకటేశ్వర్లు. తండ్రి మల్లయ్య మా అమ్మ అయినా పాక కనకమ్మ అనారోగ్యం కారణంగా గత కొంతకాలం మంచానికే పరిమితమై కొంత కాలం క్రితం మా స్వగృహం లో నే మరణించారని గతంలో మా తల్లిగారి మరణ ధ్రువీకరణ పత్రము తీసుకోలేదని నేను నిరక్షరాసుడైన కారణంగా మరణ ధ్రువీకరణ పత్రం ఎలా పొందాలో తెలియక తీసుకొని లేదని మా అమ్మగారి బ్యాంకు ఖాతా నందు ప్రస్తుతం 75 వేల రూపాయల నగదు ఉన్నట్లు బ్యాంకు అధికారులు మాకు తెలియపరచారని అట్టి నగదును వారసుడైన నాకు చెందాలంటే మా అమ్మగారి మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని బ్యాంకు అధికారులు తెలిపారని ధ్రువీకరణ కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని సుమారు మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు ధృవీకరణ పత్రం జారీ కాలేదని కావున మా తల్లి గారి మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవోకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం పెంట్రామ్ చెలక గ్రామానికి చెందిన ఈసం కార్తీక్ తండ్రి భద్రయ్య మా ఊర్లో గ్రంథాలయ భవనం నిర్మించడానికి మా ఊరి పెద్దలు మా ఇంటి స్థలం అడిగారని అందుకు మేము గ్రంథాలయంలో ఏదైనా పని ఇప్పించగలరని ఆ పెద్దలను కోరామని దానికి వాళ్లు అంగీకరించారని కానీ ఆ భవనం కట్టి రెండు సంవత్సరాలు దాటుతున్న కనీసం దాన్ని పట్టించుకోని నాధుడే లేరని మా ఊరి గ్రంధాలయాన్ని ప్రారంభించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గ్రంధాలయ ఛైర్మెన్ కు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. వేణుగోపాల్. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.